


# అమెరికా అల్లుడు

- మహాభాష్యం నరసింహారావు

రవిని వాళ్ళ ఆఫీసువాళ్ళే అమెరికాలో న్యూజెర్సీకి ఆఫీసు పని మీద ఆరు నెలలు పంపిస్తున్నట్లు విని అతని తల్లిదండ్రులు ఎంతో మురిసిపోయారు. ఎందుకంటే వాళ్ళమ్మాయి రేఖకి పెళ్ళి జరిగి రెండు సంవత్సరాలైంది. ఆ అమ్మాయి అమెరికాలో న్యూయార్కులో వుంటోంది. ఎప్పుడైనా ఫోను చేసి మాట్లాడుతుంది కాని పెళ్ళయ్యాక ఒకసారి కూడా ఇండియా రాలేదు. అబ్బాయి అమెరికా వెళ్తున్నాడంటే వాళ్ళక్కయ్యని ఒకసారి చూసి వస్తాడని, దానికి తోడు అక్కడ ఆరు నెలల పాటు వుంటాడని తెలిసి ఎంతో పొంగిపోయారు.

రఘురామ్, రాజ్యలక్ష్మిగార్లకు రేఖ, రవి అనే ఇద్దరు పిల్లలు. ఇద్దరూ కష్టపడి పోటీగా చదివి ఎంసెట్‌లో మంచి ర్యాం కులు సంపాదించి ఇంజనీరింగ్ చదివి మెరిట్‌లో పాసయ్యారు. రఘురామ్‌గారు ఏ.జి ఆఫీసులో అకౌంట్సు ఆఫీసరుగా హైద్రాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నారు. అక్కడే ఆనందనగర్‌లో స్వంత ఇల్లు కట్టుకొని స్థిరపడ్డారు. అమ్మాయి రేఖని చదువు పూర్తి కాగానే పెళ్ళి చేయాలని అనుకుంటూ వుండగా, అమెరికాలో కంప్యూటరు ఇంజనీరుగా అయిదు సంవత్సరముల నుంచి ఉద్యోగం చేస్తున్న అబ్బాయి ఒకడున్నాడని, అతనికి ఇంజనీరింగు చదివిన అమ్మాయి కావాలని చూస్తున్నాడని, అతను వచ్చే నెలలో ఇండియా వస్తున్నాడని, ఇండియా వచ్చి అమ్మాయిని చూసి, పెళ్ళి చేసుకొని వెంటనే అమెరికా తీసుకువెళ్తాడని, అక్కడ అతనికి గ్రీన్ కార్డు వుందని అంటూ అతని వివరములు వారి దూరపు బంధువులెవరో చెప్పడంతో విని, అమ్మాయి కూడా అమెరికా వెళ్ళాలని కాంక్షిస్తూ వుండడం వలన వారి అంతస్తుకి మించిన సంబంధమేఅయినా అమ్మాయి సుఖ పడ్తుందని అమెరికా సంబంధమే వాళ్ళమ్మాయికి చేశారు. తరువాత వారి అల్లుడు తల్లి తండ్రి కూడా ఏదో మంచి ఉద్యోగం వచ్చిందని చెప్పి ఇండియా విడిచి సౌదీఅరేబియా వెళ్ళిపోయారు. అల్లుడుగారి తల్లిదండ్రులు ఇండియాలో లేకపోవడం వలన ఎన్నిసార్లు రమ్మని చెప్పినా అల్లుడు కాని, అమ్మాయి కాని పెళ్ళయ్యాక ఇండియా రాలేదు. అందుచేత రఘురామ్, రాజ్యలక్ష్మి గార్లకు కొడుకు రవి అమెరికా వెళ్తున్నాడంటే అమితానందముతో పొంగిపోతున్నారు.

రవి అమెరికా వెళ్ళాడు. ఆఫీసు పని మూలంగా నెల రోజుల దాకా అమెరికాలో వున్నా వాళ్ళక్క రేఖని కలియడానికి వీలు పడలేదు. నెల రోజుల తర్వాత ఒక రోజు వీలు చూసుకొని ఆమెను కలిశాడు. ఆమెను కలిశాక అన్ని విషయాలతో వివరంగా వాళ్ళమ్మ గారికి ఉత్తరము రాశాడు. రాజ్యలక్ష్మి గారు ఉత్తరము ఆతృతగా విప్పి చదివారు.

ప్రియమైన అమ్మకు,

నమస్కరించి రవి రాయునది. ఇక్కడ నాకు అన్ని విధములా సౌకర్యముగా వున్నది. ఇక్కడ అన్ని రకముల వస్తువులు దొరుకుతున్నాయి. ఖరీదు మాత్రము ఎక్కువ. క్రిందటి వారము న్యూజెర్సీ వెళ్ళి అక్కని కలిశాను. అక్క బాగా చిక్కిపోయి దిగులుగా వున్నట్లు కనిపించింది. నన్ను చూసి చాలా పొంగిపోయింది. పూర్వము వున్న హుషారు చలాకీ తనము లేదు. అక్కడ ఉద్యోగము చేస్తున్నట్లు చెప్పింది. బావగారు కనిపించలేదు. ఆఫీసు పని మీద ఏదో ఊరు వెళ్ళారని అక్క చెప్పింది. అక్క ఒంట్లో బాగో లేదని, ఏదో దిగులుతో బాధ పడ్తున్నట్లు నాకు అనుమానముగా వుంది. ఎంత అడిగినా ఏమీ చెప్పలేదు. మరల వచ్చే నెలలో వెళ్తాను. వెళ్ళి వచ్చాక మీకు వివరములు రాస్తాను. మీరేమీ

## వృద్ధాప్యం

నెరసిన జుత్తు
దానిలో సగం రాలిపోయింది
మిలమిల మెరుస్తున్న బట్టతల
ఇస్త్రీ చేయని బట్టలా
ముడతలు పడ్డ చర్మం
ఉన్న లేనట్లుండే
గుంతలు పడ్డ కళ్ళు
బోసి నోరు
ఎప్పట్నుంచో అతని దేహాన్ని కాపాడిన వస్త్రం
అతని జీవితంలా
నలిగి, నలిగి చిరిగిపోయింది
కన్నబిడ్డల కన్నా
నేనెంతో మిన్న
అన్న గర్వంతో
చేతిలో నిటారుగా నిలబడ్డ ఊతకర్ర
వణుకుతున్న కాళ్ళు
నడవటానికి ఒంట్లో ఓపిక సత్తా లేవు
ఉదయపు నీరెండ
అతని పాలిట బడబాగ్నిలా మారింది
గత స్మృతులు మదిలో మెదిలాయి
ఒంట్లో ఉన్న సత్తువ, ఓపిక
పిల్లల బ్రతుకులు
సరిచేయడానికి సరిపోయాయి
తన బ్రతుకును ఎవరు సరిపెడతారు
తోడుగా ఉన్న జంట గువ్వ
బిడ్డల సేవ కోసం
పరితపించి, పరితపించి
శ్రమటోడ్చి
పధిరం చెమటలై కారుతోన్న
సడలని ఓపికతో
కోడళ్ళకు పని మనిషిలా పనిచేసింది
నెత్తురు లేని శరీరాన్ని వదిలింది
తాను అదే స్థితిలో ఉన్నాడు
జంట గువ్వ పిలుస్తోంది
కళ్ళు తిరగ సాగాయి
మృత్యువు కౌగిట్లోకి ఆహ్వానిస్తోంది...

**- సి. శ్యామ సుందరం**

దిగులు పడకండి. నాన్న గారికి నా నమస్కారములు. మీ ఆరోగ్యము జాగ్రత్త. మరల అక్కని కలిశాక అన్ని విషయములతో వివరముగా ఉత్తరము రాస్తాను.

ఇట్లు
మీ రవి

ఉత్తరము చదివిన రాజ్యలక్ష్మిగారు పొంగివస్తున్న దుఃఖము ఆపుకోలేక వెక్కి వెక్కి ఏడ్చారు. ఆమెకి ఏమి చేయాలో తోచలేదు. ఎన్నో రకాల ఆలోచనలు చుట్టుముట్టాయి. అప్పటి వరకూ కూతురు కాపురము గురించి ఎన్నో తీయని కలలు కన్నారు. రఘురామ్ గారికి ఇంకా మూడేళ్ళ సర్వీసు వుంది. రిటైర్ అయ్యాక అమెరికా వెళ్ళి కూతురు దగ్గర కొన్నాళ్ళు వుండి, అక్కడి ప్రదేశాలు చూసి రావాలని కలలు కంటున్నారు. అబ్బాయి రవికి కూడా మద్రాసులో టాటా కన్సెల్టెన్సీలో మంచి ఉద్యోగము రావడముతో అతనికి కూడా త్వరలో వివాహము జరిపించి, వారిద్దరూ 'రామా కృష్ణా' అనుకుంటూ హాయిగా కాలక్షేపము చేయాలని, శేష జీవితాన్ని ఆనందముగా గడపాలని ఊహా లోకాల్లో విహరిస్తున్నారు. రఘురామ్ గారు ఊళ్ళో లేరు ఆడిట్ పార్టీతో విశాఖపట్నం వెళ్ళారు. వారం రోజుల దాకా రారు. రాజ్యలక్ష్మి గారికన్నా రఘురామ్ గారికే రేఖ అంటే అత్యంత ప్రేమ, ముద్దు కూడా. ఆడపిల్లకి తండ్రి మీద, మగపిల్లాడికి తల్లి మీద ఎక్కువ ప్రేమ వుంటుందని చెప్తూ వుంటారు. రేఖను అతను పువ్వుల్లో పెట్టి పెంచారు. ఎక్కువ కట్న కానుకలకాసించకుండా అమెరికా అల్లుడు వస్తున్నాడంటే ఇద్దరూ రేఖ అదృష్టానికి మురిసిపోయారు. కానీ అబ్బాయి రవి ఉత్తరములో ఏదో అపశృతి వున్నట్లు తోచింది. రాజ్యలక్ష్మి గారికి ఎంత అపుకుందామన్నా దుఃఖము ఆగడం లేదు. ఓదార్చడానికి భర్త కూడా దగ్గర లేడు. ఈ విషయాన్ని భర్తకి ఎలా చెప్పాలో ఆమెకి అర్థము కావడములేదు. రఘురామ్ గారికి బ్లడ్ ప్రెషర్, సుగరు రెండూ వున్నాయి. అతడు చాలా సున్నిత మనస్కుడు. నిద్రలో కూడా చీమకి అపకారము చేయడు. మంచి వాళ్ళకే భగవంతుడు కష్టాలు కలుగజేస్తూ వుంటాడు. రోగాలు వస్తే మందులు వేసుకొని ఉపశమనం కలిగించుకోవచ్చు. కానీ భార్యాభర్తల మధ్య చిచ్చు రగిలితే బ్రతుకంతా అంధకారబంధురమే అవుతుంది. రేఖ జీవితానికి ఏమీ కాకూడదని వారిద్దరూ అన్ని విధాలా సుఖముగా కాపురము చేయాలని వేయి దేవుళ్ళకి రాజ్యలక్ష్మి గారు మొక్కుకున్నారు.


రఘురామ్ క్యాంపు నుంచి తిరిగి వచ్చారు. కానీ ఆయనకి రేఖ విషయము తెలియనీయలేదు. కానీ రఘురామ్ గారికి భార్య ఒంట్లో ఏదో అనారోగ్యముతో బాధపడుతుందని అనుమానము కలిగి, డాక్టరు దగ్గరకు తీసుకువెళ్ళాడు. డాక్టరు ఆమెను పరిక్షించి కొద్దిగా బ్లడ్ ప్రెషర్ వున్నట్లు తెలిపాడు. నీరసంగా ఇద్దరూ ఇంటికి తిరిగి వచ్చి ఒకరికొకరు ఓదార్చుకున్నారు. బాగా డబ్బులున్న వారికి రావాల్సిన రోగాలు మనకి వచ్చాయేమిటా అని ఇద్దరూ కొంతసేపు జోకులు వేసుకుని నవ్వుకొన్నారు.

నెల రోజుల తర్వాత మరలా రవి దగ్గర నుంచి పెద్ద ఉత్తరం వచ్చింది. మధ్యలో నాలుగు సార్లు ఫోన్లు చేసినా తండ్రి ఆందోళన చెందకుండా రేఖ సురక్షితంగా వుందని మాత్రమే

### రియల్ రొమేన్స్

గర్భవతిగా ఉన్న ట్వింకిల్‌ఖన్నాను సినిమాల్లో నటించడం మానుకున్నట్లేనా అంటే 'పిల్లల్ని కంటే సినిమాల్లో నటించకూడదని రూలేమైనా ఉందా? నటించడానికి నటన ముఖ్యం కానీ, మా పర్సనల్ లైఫ్ కాదు' అంటోంది. అయితే 'అక్షయ్‌తో మాత్రం నటించను' ఎందుకంటే అతనితో సినిమాల్లో రొమేన్స్ చెయ్యడం నాకు ఇష్టం లేదు, నిజజీవితంలో మాత్రమే అతనితో రొమేన్స్ చేస్తాను' అని చెబుతోంది. (అక్షయ్ వీక్‌నెస్ మిగతా హీరోయిన్లకి తెలిసిపోతుందని ట్వింకిల్ భయమా?)





## కురూపి

రవీనా టాండన్‌ను చాలా రోజులుగా 'ఒంటరిగానే ఉంటున్నారే, కారణం ఏమిటి?' అని అడిగితే 'సరైన మగాడు దొరకడం లేదు' అంటోంది. రవీనా కాబోయే భర్త తన తండ్రిలాగా సరదాగా ఉండేవాడు కావాలిట. కురూపైనా పరవాలేదుట. అజయ్‌దేవగన్, అక్షయ్‌కుమార్, రాహుల్ ద్రవిడ్‌లతోపాటు ప్రముఖ మోడల్స్‌తో రాసలీలలు సాగించిన రవీనాకు ఇప్పుడు ఇక కురూపి దొరకడం కూడా కష్టం అని బాలీవుడ్ వర్గాల భోగట్టా.


చెప్పాడు. భయంతో వణుకుతున్న చేతులతో ముఖానికి పట్టిన చెమటను పైట చెంగుతో తుడుచుకొని మెల్లగా ఉత్తరాన్ని చదవసాగారు రాజ్యలక్ష్మిగారు.

ప్రియమైన అమ్మకు,

రవి నమస్కరించి రాయునది. ఇక్కడ నేను క్షేమముగా వున్నాను. ఇక్కడ అక్క జీవితము కుక్క చింపిన విస్తరిలా వుంది. బావగారు మనం అనుకున్నట్లు ఉత్తముడు కాదు. అతనికి లేని వ్యసనము లేదుట. అతనికి అమెరికాలో అంతకు ముందే ఒకామెతో వివాహము జరిగిందట. కాంట్రాక్టు మేరేజి చేసుకున్నాడుట. ఇంకా మూడేళ్ళ వరకూ అతనికి ఆమెతో సంబంధముంటుందని, అంతవరకూ వేచి వుండమని అక్కకి చెప్పి, అక్కని వేరే ఇంటిలో వుంచి, అతను అమెరికా అమ్మాయితో కాపురం చేస్తున్నాడుట. అందుకు అక్కకి అతని మీద అసహ్యము కలిగి, అతనికి చెప్పకుండా ఉద్యోగంలో చేరింది. ఉద్యోగము చేయవద్దని కొన్నాళ్ళు అక్కని వేధించాడుట. అక్క అతన్ని లక్ష్య పెట్టక పోవడంతో అతను కోపముతో ఈ మధ్య అక్క దగ్గరకు రావడం మానివేశాడుట. ఆత్మాభిమానం గల అక్క ఈ విషయాలన్నీ మనకి తెలిస్తే, సున్నితమనస్కులైన నాన్నగారు, నువ్వు తట్టుకోలేరని, ఈ రహస్యాన్ని దాచి వుంచి, ఫోనులో మనతో నవ్వుతూ కబుర్లు చెప్తూ ఆ దావానలాన్ని ఆమె కడుపులో దాచుకుంది. అందుచేతనే మనకెవరికీ అక్క జీవితముపై అనుమానం కలుగలేదు. ఆ అమ్మాయి అంటే బావగారి మొదటి భార్య అక్కడ డాక్టరుగా వుండి లక్షలు సంపాదిస్తోందిట. ఆమెకు ఒక కొడుకు కూడా పుట్టాడుట. అందుచేత ఐదు సంవత్సరాలైన తరువాత కాంట్రాక్టు మేరేజి రద్దు చేసుకుంటాడని నమ్మకం లేదని అక్క చెప్పింది. బావగారు ఈ మధ్య చుట్టపు చూపుగా నెలకో రెండు నెలలలో ఒకసారి వచ్చి, ఈ విషయాన్ని బయటకు రానివ్వద్దని బెదిరించి, వెళ్తున్నాడుట. అక్కకి అతనంటే విరక్తి కలిగి, స్వతంత్ర్యంగా ఒంటరిగా బ్రతకాలని నిశ్చయించుకొని అక్కడే ఉద్యోగములో చేరి జీవిస్తోంది. నాతో ఇండియా రమ్మనమని చెప్పాను. కానీ అక్క వినడం లేదు. ఇండియా వస్తే మన బంధువులందరూ వారు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక, వారు అనే సూటి పోటి మాటలు భరించడం కష్టమని తలపోస్తోంది. అందుకే అమెరికాలోనే ఒంటరిగా వుండాలనుకుంటున్నట్లు చెప్తోంది. అక్క జీవితము చూస్తూ వుంటే నాకే బాధ కలుగుతోంది.. ఇంత మంచి అక్కకి అలాటి దుష్టుడు, దుర్మార్గుడైన భర్త ఎలా దొరికాడా అని ఆశ్చర్యం కలుగుతుంది. భగవంతుడు మనల్ని ఎందుకిలా పరీక్షిస్తున్నాడో అర్థము కావడం లేదు. మనము అక్క పెళ్ళి విషయములో తొందరపడి నిర్ణయము తీసుకున్నామేమోననిపిస్తోంది. అమెరికా మోజులో పడి చాలా మంది వైవాహిక జీవితాలు ఇలాగే వున్నట్లు ఇక్కడికి వచ్చేక తెలిసింది. ముఖ్యంగా మన తెలుగు వారు ఈ మధ్య అమెరికా పెళ్ళి కొడుకనగానే వారి పుట్టుపూర్వోత్తరాల గురించి కాని, అతను చదివిన చదువు గురించి కాని, చేస్తున్న ఉద్యోగము గురించి కానీ సరిగ్గా తెలుసుకోకుండా పిలలనిచ్చి పెళ్ళి చేస్తున్నారు. కొందరైతే కేవలం ఫోటోలు చూసి, పిల్లల్ని ఒకర్ని ఒకరు చూసుకోకుండానే పెళ్ళి ముహూర్తాలు పెట్టుకొని పెళ్ళిళ్ళు చేసుకుంటున్నారు. కొందరు ఇక్కడ బట్లరు, టాక్సీ డ్రైవరు ఉద్యోగాలు చేస్తున్న వారు కూడా అమెరికాలో కంప్యూటర్ ఇంజనీరనో లేక ఏదో హోదా గల ఉద్యోగము చేస్తున్నట్లు చెప్పి నమ్మించి ఎక్కువ కట్న కానుకలతో అమ్మాయిల్ని పెళ్ళి చేసుకొని అమెరికా తీసుకు వచ్చినట్లు తెలిసింది. ఇంకా

## బాలీవుడ్‌లో శ్రీహరి

సహజంగా ఏ ప్రాంతీయా భాషా నటుడికైనా బాలీవుడ్ సినిమాల్లో నటించాలనే కోరిక ఉంటుంది. ఇంతకుముందు నాగార్జున, చిరంజీవి, వెంకటేష్‌లు హిందీ చిత్రాల్లో నటించి జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు అదే బాటలో శ్రీహరి పయనిస్తున్నాడు. తెలుగులో నిర్మిస్తున్న పృధ్వీనారాయణ చిత్రాన్ని హిందీలో పునర్నిర్మించాలని అనుకుంటున్నాడు. అందులో కూడా శ్రీహరే హీరోగా నటిస్తాడు. తెలుగులో రంగనాథ్ పోషించిన పాత్రను హిందీలో అమితాబ్ చేత వేయించాలని చూస్తున్నారు. తెలుగు చిత్రానికి దర్శకత్వం వహించిన పి.వాసు హిందీ చిత్రానికి కూడా దర్శకత్వం వహిస్తారట. శ్రీహరి హిందీ చిత్రసీమలో నిలబడతాడో లేదో కాలమే నిర్ణయించాలి.




కొందరు కీచకులు పెళ్ళి చేసుకువచ్చి భార్య చేత ఇక్కడ వ్యభిచారం చేయిస్తున్నారట. కొందరు అమెరికా పెళ్ళికొడులు విద్యావంతురాలు అక్కర్లేదని చెప్పి ఇండియాలో పెళ్ళి చేసుకొని వచ్చి ఇక్కడ వారిని వంట మనుషులుగా, పని మనుషులుగా వారిని ఉపయోగించుకుంటున్నారుట. ఇవన్నీ వింటూవుంటే ఒడలు గగుర్పొడుస్తోంది. ఈనాడు ప్రతివారు మా అమ్మాయి అమెరికాలో వుంది, అబ్బాయి అమెరికాలో ఉన్నాడని చెప్పుకొని మురిసిపోతున్నారు కాని వారికి ఇక్కడ జరుగుతున్న చీకటి గాథలు గురించి తెలియవు. అక్కలాటి అభాగినులు చాలామందే వున్నారుట. అక్కే ఈ విషయం స్వయంగా చెప్పింది. కొందరైతే రెండవ భార్యగానో, ఇంట్లో పని మనిషి, వంట మనిషిలా బ్రతుకుతూ గుట్టుగా కాపురము చేస్తున్నారట. ఇక్కడ ఎవరూ ఇలాటి విషయములు పట్టించుకోవడము లేదు. మనది సంప్రదాయమైన కుటుంబం అవడం వలన, బయట ప్రపంచము గురించి ఎక్కువ తెలియకపోవడం వలన మన పరిధిలోనే మనము ఆలోచిస్తూ బాధపడ్తున్నాము.

ఈ విషయము నాన్న గారికి చెప్పావా? అక్క చెప్పవద్దన్నది. ఇక్కడ నా ఆఫీసు పని పూర్తి కాగానే అంటే మరో మూడు నెలల్లో ఇండియా వస్తాను. అక్కని ఎలాగైనా ఒప్పించి, ఆఫీసుకి సెలవు పెట్టించి నాతో ఎలాగైనా హైద్రాబాదు తీసుకువస్తాను. అంతవరకు ఓపిక పట్టి నాన్నగారికి ఈ విషయము తెలియనీయవద్దు, ఈ వయసులో ఆయన తట్టుకోలేరు. మేము ఇండియా వచ్చాక ఆలోచించి, తగిన సమయం చూసి నాన్నగారికి చెప్తాము. అన్నీ తెలిసి చదువుకున్న మనలాటి వారమే అమెరికా మోజులో పడి తప్పటడుగు వేశాము. అన్ని విధాలా బాగా తెలిసిన వారైతేనే దూర సంబంధాలు, విదేశీ సంబంధాలు చేయాలి. లేకపోతే పవిత్రమైన వివాహబంధాలు మధ్యలోనే తెగిపోయి జీవితాలు మోడులవుతాయి. అక్క కోసము నువ్వు దిగులు పడకు. అక్క ఇక్కడ చాలా ధైర్యంగా వుంది. నన్ను చూశాక అన్నీ మరిచిపోయి హాయిగా నవ్వుతోంది. తప్పకుండా అక్కని నాతో హైద్రాబాదు తీసుకువస్తాను. నువ్వు ధైర్యముగా వుండు. మీ ఆరోగ్యాలు జాగ్రత్త.. ఇక వుంటాను.

ఇట్లు
నీ రవి

## నేనూ అంతే!

ఫ్లాప్ హీరోయిన్ ఈషా డియోల్ 'మా అమ్మ(హేమమాలిని)కిలాగా నాకు మనోధైర్యం ఎక్కువ. నా గురించి ఇండస్ట్రీలో ఎవరేమన్నా పట్టించుకోను. ఇప్పుడు ఫ్లాప్ హీరోయిన్‌గా ఉన్నా, ఎప్పటికైనా నెంబర్‌వన్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంటానన్న నమ్మకం నాకుంది' అని తెగ గొప్పలు చెప్పుకుంటూ బాలీవుడ్‌లో తిరుగుతోందట.



రాజ్యలక్ష్మిగారు ఉత్తరము పూర్తిగా చదివి,రేఖని తలచుకొని చాలా సేపు దుఃఖించి, అలాగే నిద్రపోయారు. సాయంత్రము భర్త ఇంటికి వచ్చేసరికి ఆమె ముఖము పొంగి బాగా ఉబ్బి ఉంది. అద్దములో చూసుకొని భయపడుతూనే భర్తకి కాఫీ అందించారు.

రఘురామ్‌గారు కాఫీ కప్పు అందుకొని, భార్య ముఖములో దీనత్వము చూసి, "రాజ్యం ఏమైంది? ఒంట్లో నలతగా వుందా?" అని ప్రేమతో పలుకరించారు.

రాజ్యలక్ష్మిగారు ముఖము తిప్పుకొని, వచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ "పిల్లలిద్దరూ అమెరికాలో వున్నారు, వాళ్ళని చూడాలనివుందండీ!" అంటూ భర్త ఒడిలో తల దాచుకుని బావురుమన్నారు.

ఆమె బాధ చూసి అతనికి అశ్రునయనాలై "రాజ్యం, ఆడదానికి కాబట్టి నువ్వు బయటికి చెప్పి ఏడ్చావు. నాకూ ఈ మధ్య పిల్లల్ని చూడాలని హృదయము తహ తహలాడుతోంది. కానీ మనసులోనే కోరికని అదిమి పెట్టుకొని పైకి గంభీరంగా కనిపిస్తున్నాను. మన రవికి ఈ రోజే ఫోను చేసి, వాడు ఇండియా తిరిగి వచ్చేటప్పుడు అమ్మాయి రేఖని కూడా వాడితో తీసుకు రమ్మన్నమని చెప్పాను. అమ్మాయిని చూసి చాలా రోజులైంది" అని ఆమె తల నిమిరి ఆమెను ఓదార్చారు.

రాజ్యలక్ష్మి గారు ఆ ఓదార్పు వాక్కులతో కళ్ళనీళ్ళు తుడుచుకొని, దీనవదనంతో కాఫీ కప్పు తీసుకుని లోనికి వెళ్ళి, భగవంతునికి మనసులోనే నమస్కరించి దుఃఖభారాన్ని కొంత దిగమ్రింగి ఊరట చెందారు. ❀

